# నగదు రహిత చెల్లింపులు

కేంద్ర ప్రభుత్వపు రూ. 500 మరియు రూ. 1000 ల నోట్ల రద్దు నిర్ణయం తరువాత దేశవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ పద్ధతితో చెల్లింపు విధానం పలు ముఖాలుగా వ్యాప్తి చెందుతోంది. ఇందులో భాగంగా వివిధ రకాలైన మార్గాలు ఈ – పాస్ యంత్రాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ (అంతర్జాల బ్యాంకింగ్ ) మొబైల్ కరెన్సీ, యస్ యమ్ యస్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ వగైరా. వివిధ మార్గాలను ప్రతిభావంతంగా మరియు రక్షిత పద్ధతిలో వాడుకోవడానికి ఈ చెల్లింపు విధానాలను అర్ధం చేసుకోవడం ఎంతో ఆవశ్యకం. ఇటువంటి చెల్లింపు విధానాలను ఇచ్చట వివరించడం జరుగుతుంది.

నోట్లు మాత్రమే ఉండాలనే విధానానికి స్వస్తి పలికి మొబైల్ ఫోన్లు, బ్యాంక్ అకౌంట్లు గ్రామాలకు, అందరికి అందుబాటులో ఉండటం వలన గ్రామ ప్రజలు తమకు కావాలసిన నిత్యావసర వస్తువులు, పాలు, బియ్యం, ఉప్పు వగైరాలు స్మార్ట్ బ్యాంకింగ్ విధానంలో కొనుగోలు చేయవచ్చు. ఈ విధానం వినియోగించుకున్నందుకు కొంత రుసుము కట్టవలసి ఉంటుంది.

## బాగా ప్రాచుర్యం పొందిన సదుపాయాలు ఇలా ఉన్నాయి.

1. ఈ.పి.ఓ.యస్ యంత్రం
2. యస్.యమ్. యస్ బ్యాంకింగ్
3. ఇంటర్నెట్ బ్యాంకిగ్
4. యాప్ ద్వారా (దీనికైతే స్మార్ట్ ఫోన్ ఉండాలి)

## 1. ఈ.పి.ఓ.యస్ (దీనిని ఈ - పాస్ అని పలకవచ్చు) యంత్రం :

ఈ యంత్రం ద్వారా నగదు బదిలీ మరొక అకౌంట్ కు డెబిట్ కార్డు పిన్ నెంబరు అనుమతితో మార్చవచ్చు. పలు రకాల యంత్రాలు లభ్యమవుతున్నాయి. దాదాపు అన్ని యంత్రాల పనితీరు మరియు అవసరం ఒకటే. వినియోగదారుని కార్డును అందులో ఉంచి తద్వారా నగదు బదిలీని చేయవచ్చు. అన్ని బ్యాంక్ కార్డులు ఇందుకు వినియోగించుకోవచ్చు.

ఈ - పాస్ యంత్రాలు తగు నాణ్యత కలిగి ఇతరులకు వీటిని అందుబాటులో లేకుండా చూడాలి. ఇతర యంత్రాలకు దీనిని అనుసంధానం చేయకుండా చూడాలి. వినియోగదారులు ముఖ్యంగా పిన్ నంబరు, బ్యాంక్ అకౌంట్ నంబరు రహస్యంగా ఉంచుకోవాలి.

## 2. యస్. యమ్. యస్. బ్యాంకింగ్

మన గ్రామాల్లో చాలా మంది దగ్గర సాధారణ కీపాడ్ ఫోన్లు ఉంటాయి. యస్. ఎమ్. ఎస్ అనేది డబ్బు చెల్లించడానికి ఎంతో సరళమైన మరియు సులువైన మార్గం. ఇంటర్నెట్ సౌకర్యం లేని ప్రాంతాల్లో దీనిని చక్కగా వినియోగించుకోవచ్చు. వినియోగదారులను పిన్ నెంబర్లు, బ్యాంక్ అకౌంట్ నంబర్లు జాగ్రత్తగా ఉంచుకోవాలని హెచ్చరించాలి.

**ఇందుకోసం ఏం కావాలంటే**

- బ్యాంకు అకౌంట్ ఫోన్ నెంబర్ తో అనుసంధానం జరగాలి
- ఈ డబ్బు కట్టడానికి బ్యాంకులో తగు సౌకర్యం జరిగి ఉండాలి. చాలా బ్యాంకుల్లో ఇప్పుడు ఈ సౌకర్యాన్ని అనేక పద్ధతుల్లో అందిస్తున్నారు.

- వినియోగదారుడు స్టేట్ బ్యాంక్ ఖాతాదారుడు అయినట్లయితే యస్.యమ్. యస్ బ్యాంకింగ్ సదుపాయాన్ని తక్షణమే డబ్బు చెల్లించడానికి ఇలా చేయవచ్చు.
- < ఐఎమ్ పిఎస్ > < మొబైల్ ఫోన్ నెం > < యమ్ యమ్ ఐడీ > < డబ్బు వివరాలు > < యూజర్ ఐడీ > < యమ్ పిన్> <ఎందుకోసం అనే వివరాలు తెలపాలి (దాదాపు 20 అక్షరాల్లో నింపవచ్చు) >
- ఐయమ్ పియస్ అంటే తక్షణమే డబ్బు చెల్లించే సర్వీసు
- యమ్ యమ్ ఐడీ అంటే మనం ఎవరకి డబ్బు చెల్లించాలో వారి గుర్తింపు సంఖ్య

ఏదైనా బ్యాంకు అకౌంట్ కు గానీ, నమోదు చేసుకున్న వ్యాపారికి గానీ డబ్బు మార్పిడి చేసుకోవడానికి వివిధ పద్ధతులు ఉన్నాయి. ఒక రోజులో అత్యధికంగా ఎంత మార్పిడి చేయవచ్చు అనేది కానీ లేక పొరపాటున పంపిన డబ్బును వెనుకకు రప్పించుకునే మార్గాలు ఒక్కో బ్యాంకుకు ఒక్కో పద్ధతి ఉంటుంది. బ్యాంక్ లో ఉన్న అకౌంట్ లో ఇంకా ఎంత ఉన్నది అనే విషయముగానీ ఇంతకు ముందు జరిపిన లావాదేవీలు తెలుసుకునే సదుపాయాలు ఉంటాయి.

## 3 . ఇంటర్నెట్ బ్యాంకింగ్

వినియోగదారుడు తన బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బును తక్షణమే బ్యాంక్ వెబ్ సైట్ ద్వారా బదిలీ చేయవచ్చు. ఇందుకు వివిధ మార్గాలున్నాయి. NEFT, RTGS, IMPS వంటివి. IMPS ద్వారా డబ్బును వెంటనే బదిలీ చేయవచ్చు

**ఇందుకోసం కావలసినవి :**

- ఇంటర్నెట్ బ్యాంకింగ్ ను 'వినియోగదారుడి పేరు' (USER NAME) మరియు పాస్ వర్డ్ (PASSWORD) కోసం బ్యాంక్ ను అభ్యర్థించవలసి ఉంటుంది.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా లబ్ధిపొందే వ్యక్తి వివరాలు నమోదు చేయవలసి ఉంటుంది. పలు బ్యాంకులు వీటి పద్ధతులు ప్రకారం ఈ నమోదుకు సమయం తీసుకుంటాయి.
- వినియోగదారునికి రోజు వారి లావాదేవీల మొత్తం దాదాపు సరిపోయేంతగా ఉంటుంది.
- వినియోగదారుడు తన బ్యాంక్ అకౌంట్ నెంబరుకు IFSC కోడ్ మరియు లబ్ధిదారుని అకౌంట్ నెంబరుకు అనుసంధానం బ్యాంక్ ద్వారా చేయవలసి ఉంటుంది.

## 4 యాప్ ద్వారా (దీనికైతే స్మార్ట్ ఫోన్ ఉండాలి)

ఏకీకృత నగదు చెల్లింపు మార్గం (UPI) ఉపయోగించుకోవడం ద్వారా వివిధ బ్యాంక్ అకౌంట్లు (ఏర్పాటు చేసుకున్న బ్యాంకులు ద్వారా )

- మొబైల్ ఫోన్ ద్వారా తక్షణమే నగదు బదిలీ
- ఒకే మొబైల్ యాప్ ద్వారా వివిధ బ్యాంక్ అకౌంట్లు అనుసంధానం
- తక్షణ అనుమతి
- వినియోగదారుడు ఎటువంటి వివరాలు అందించకుండానే నగదు బదిలీ
- స్నేహితులతో బిల్లు సర్దుబాట్లు
- ఒకే యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు

- నిత్యావసర చెల్లింపులు, కౌంటర్ చెల్లింపులు, బార్ కోడ్ ఆధారిత చెల్లింపులు
- చందాలు, వసూళ్లు, పంపకాలు వగైరా
- మొబైల్ యాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేయడం

**ఇందుకోసం కావలసినవి**

- సంబందిత యాప్ స్మార్ట్ ఫోన్ లో ఏర్పాటు చేయడం
- UPI లో వినియోగదారుడు నమోదు కావడం

## ఎ) కొన్ని బ్యాంకుల ప్రత్యేక యాప్ లు :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే ఈ సౌకర్యాన్ని 'ఈ బడ్డీ' అని వ్యవహరిస్తారు. ఆంధ్రాబ్యాంకు వారు ' యమ్ – పే ' అని, ఐసీఐసీఐ బ్యాంకు వారు ' ఐ – మొబైల్ ' అని పిలుస్తారు.

**ఇందు కోసం కావలసినవి :**

- స్మార్ట్ ఫోన్ లో యాప్ ఏర్పాటు చేయాలి
- వినియోగదారుడు తన బ్యాంక్ అకౌంట్ ను యాప్ కు అనుసంధానం చేయడం

## బి). వాలెట్ బ్యాంకింగ్ యాప్ లు :

పేటీయమ్, ఫ్రీచార్జ్ , మొబిక్విక్, ఆక్సిజన్ వాలెట్, జియో మనీ, సిట్రస్ వాలెట్ వగైరాలు వ్యాలెట్ బ్యాంకింగ్ సదుపాయాలు. పేటీయమ్ అనేది అత్యంత ప్రాచుర్యం పొందిన నగదు మార్పిడి సదుపాయం.

**ఇందు కోసం కావలిసినవి :**

- స్మార్ట్ ఫోన్ లో ఈ సదుపాయాన్ని పొందుపరచాలి
- వాలెట్ ను కార్డు ద్వారా గాని, నెట్ బ్యాంకింగ్ ద్వారా గాని నగదుతో నింపాలి.

## మొబైల్ ఫోన్ తో ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

- రక్షణతో ఉన్న ఏర్పాట్లు వాడటం
- గుర్తింపు పొందిన యాప్ లనే వినియోగించడం
- చెడు లేక అనుమానస్పద లింకుల జోలికి పోకుండా ఉండుట
- సోషల్ మీడియాను తగుమాత్రమే వినియోగించుట
- అనవసరపు  కాల్స్ నందు జాగ్రత్త వహించుట

## రిజర్వ్ బ్యాంకు వారు ఇచ్చిన మార్గదర్శకాలు

- వ్యక్తిగత సమాచారమైనటువంటి అకౌంట్ నెంబర్, పిన్ నెంబర్, ఫోన్ నెంబర్ వగైరాలను ఇతరులకు ఇవ్వరాదు.
- ఆమోదం పొందని వెబ్ సైట్లను నమ్మవద్దు. రిజర్వ్ బ్యాంకు వారి గుర్తింపు పొందిన వెబ్ సైట్ rbi.org.in
- రిజర్వ్ బ్యాంకు వారి ఉద్యోగులమంటూ ఇతరత్రా ద్వారా మోసపూరితమైన ఆకర్షణలు అందించే వారిపై అప్రమత్తమై ఉండాలి.
- రిజర్వ్ బ్యాంక్ లో ఉద్యోగాలిస్తామనే ఈ మెయిల్స్ నమ్మరాదు.

- ALL BANK BALANCE ENQUIRY NO : ఇలాంటి యాప్ రిజర్వ్ బ్యాంక్ లో లేదు. మల్టీ లెవల్ మార్కెటింగ్ (MLM) కార్యకలాపాలు నమ్మవద్దు.
- సేవింగ్స్ ఖాతా ద్వారాగాని, కరెంట్ ఖాతా ద్వారా గాని, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, ఆన్ లైన్ బ్యాంకింగ్ సర్వీసెస్ ద్వారాగాని తీసుకొనుట, ఉంచుట, విదేశీ నగదు గాని ఎటువంటి వ్యాపారాలు రిజర్వ్ బ్యాంక్ ఎప్పటికీ చేయదు.
- ఇతర దేశాల నుండి గాని, నమ్మశక్యంగాని డబ్బు ఆకర్షణలు చూపించే చర్యలను సంబంధిత పోలీస్ స్టేషన్ నందుగాని, సైబర్ క్రైమ్ అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావలెను.

..........